బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

పరిగి పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 19: రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలనే డిమాండ్‌తో గురువారం చలో ప్రజాభవన్ కార్యక్రమానికి రైతులు పిలుపునివ్వగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. పరిగిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, గడిసింగాపూర్, రాఘవాపూర్ మాజీ సర్పంచ్‌లు జి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, నల్క జగన్, మాజీ ఎంపీటీసీ మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు బి.రవికుమార్‌తో ఎనిమిది మందిని పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ ముందస్తు అరెస్టు చేశారు. వారిని మధ్యాహ్నం తర్వాత వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

కులకచర్ల: మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను కులకచర్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని నిరసనకు వెళ్లే తమను, రైతులను అరెస్టు చేయడం తగదని బీఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్ నాగని బిచ్చయ్య అన్నారు. రూ. రెండులక్షల రుణమాఫీ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివని సురేశ్, మేకుల యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

నవాబుపేట: ఛలో ప్రజాభవన్ కార్యక్రమం కోసం వెళుతున్న మండలంలోని నారేగూడం గ్రామానికి చెందిన రైతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ రైతులకు రుణమాఫీ కనీసం సగం కూడా కాలేదని ఆవేదన వ్యక్తంజేశారు.

తప్పలతడకగా ఓటరు జాబితా



ఎంపీడీవో విశ్వప్రసాద్‌కు వివరిస్తున్న మాజీ ఎంపీపీ శరణు బసప్ప

- అధికారుల తీరుపై నాయకుల ఆగ్రహం
- సరి చేయకుంటే న్యాయపోరాటం, ఎన్నికల బహిష్కరణకు వెనుకాడం
- సమీక్షా సమావేశంలో వివిధ పార్టీల నేతలు
- సరిచేస్తామని ఎంపీడీవో హామీ

తాండూరు రూరల్, సెప్టెంబర్ 19 : ఓటరు జాబితా తప్పలతడకగా ఉందని, దీన్ని సమూలంగా మార్చాలని, గతంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో కూడా సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా, పట్టించుకోలేదని, ఇప్పటికీ అదే జాబితా ఉందంటూ తాండూరు మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, ఎంపీడీవో విశ్వప్రసాద్ దృష్టికి తెచ్చారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పలు రాజకీయ పార్టీలతో ఓటరు జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శరణు బసప్ప మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తెచ్చినా, ఓటరు జాబితాను సవరించలేదన్నారు. మొదటి వార్డులో ఉండాల్సిన ఓటరు పేరు, 14 వార్డులో నమోదై ఉందని, అదేవిధంగా ఓటర్లు చనిపోతే, జాబితా నుంచి పేరు తొలగించలేదు. అదేవిధంగా గతంలో ఓటరు జాబితాలో ఉన్న పేర్లను ప్రస్తుత ఓటరు జాబితా నుంచి తొలగించారంటూ మాజీ ఎంపీపీ శరణు బసప్ప ఎంపీడీవో దృష్టికి తెచ్చారు. మాజీ సర్పంచ్ శంభులింగం చనిపోతే, ఆయన పేరు తొలగించాల్సి ఉంది, కానీ ఆ పేరు మాత్రం తొలగించలేదు. ఆయన భార్య అన్నపూర్ణ పేరు మాత్రం ఓటరు జాబితా నుంచి తొలగించారని ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా 6వ వార్డులో ఉండాల్సిన ఓటర్ల పేర్లు , 9,10,11,12,14 వార్డుల్లో నమోదై ఉన్నాయని తెలిపారు. కరణ్‌కోట ఓటర్లు మొత్తం ఏడు వేలకు పైగా ఉన్నారని, అందులో సుమారు మూడు వేల ఓటర్ల పేర్లు గజిబిజిగా ఉన్నాయంటూ అధికారుల దృష్టికి తెచ్చారు.

ఈ ఓటరు జాబితాపై సమగ్ర విచారణ జరిపి, సమీక్ష చేయాలని వారు కోరారు. అధికారులు చేయని పక్షంలో హైకోర్టుకు వెళతామని వారు స్పష్టం చేశారు. గ్రామంలో ప్రతీ వార్డు లోని ఇంటింటికీ తిరిగి, ఓటరు జాబితాను సరిచేసేందుకు కృషి చేస్తా మని ఎంపీడీవో వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా గౌతాపూర్‌లో ఎస్సీ కాలనీలో సుమారు 400ల వరకు ఎస్సీ ఓటర్లు ఉండగా, కేవలం 16 మంది మాత్రమే ఉన్నట్లు ఓటరు జాబితాలో ఉందంటూ మాజీ వైస్ ఎంపీపీ రాజప్ప, మాజీ ఎంపీటీసీ నరేందర్‌రెడ్డిలు ఎంపీడీవో దృష్టి కి తెచ్చారు. దీని కారణంగా ఎస్సీ వార్డులు రిజర్వు కాలేదని స్పష్టం చేశారు. గతంలో ఇదే మాదిరిగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని, ఓటరు జాబితాను సరిచేయాలని వారు కోరారు. ఓటరు జాబితాను సరి చేయకుంటే రాబోయో పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నిక లను బహిష్కరిస్తామని పలు రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. వార్డుల వారీగా వెళ్లి ఓటరు జాబితాను సరిచేయాలని బీఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి సూచిం చారు. ఓటరు జాబితాను సరిచేసేందుకు కృషిచేస్తామని ఎంపీడీవో వారికి సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు జన్నె నాగప్ప, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, పలువురు నాయకులు ఉన్నారు.

మహిళా సంక్షేమమే సర్కార్ లక్ష్యం

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, సెపెంబర్ 19 : మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు పావలా వడ్డి రుణాలను పునః ప్రారంభించామన్నారు. త్వరలోనే మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ. 2500 ఇస్తామన్నారు. మహిళా సంఘాల సభ్యుల విజ్ఞప్తి మేరకు మహిళా సమాఖ్య భవనానికి రూ. 20లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వెంకట్ రాం రెడ్డి, మాధవ్‌రెడ్డి, అజయ్‌ప్రసాద్, చందర్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులుగౌడ్, సీనియర్ నాయకులు వెంకటేశ్ మహారాజ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామునాయక్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శంకరప్ప, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్‌కు అర్హులైన మహిళలందరికీ గుర్తింపు పత్రాలను పంపిణీ చేయడంతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం హహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందన్నారు. మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాలను నెలకొల్పబోతున్నామని, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, ఐటీఐ కాలేజీలను త్వరిత గతిన ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తమ రావు, బీ బ్లాక్ అధ్యక్షుడు అనిల్ సేట్, అధికారులు ఎంపీడీవో పుష్పలీల, ఎంఆర్‌వో అంజయ్య, ఎంపీవో యాదయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల ఆందోళ నతో రోడ్డుపై ఉన్న డబ్బాల తొలగింపు

బంట్వారం (కోట్‌పల్లి), సెప్టెంబర్19 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రద్దీగా ఉండి, బస్సులు తిరిగేందుకు రాకుండా ఉన్న ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారుల డబ్బాలను అధికారులు తొలగించారు. ఇందుకు సంబంధించి కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీ వారు డబ్బాలను తొల గించాలని నోటీసులు సైతం జారీ చేశారు. కాగా రోజులు గడిచినా వ్యాపారులు డబ్బాలను తొలగించలేదు. నిర్ణీత గడు వు ముగిసినప్పటికీ డబ్బాలను తొలగించలేదు. దీంతో డబ్బాలు తొలగించాలని స్థాని కులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. స్థానిక ఎస్ఐ ప్రవంతి వచ్చి నచ్చజెప్పినా వినలేదు. సీఐ బీమ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ఈ రోజు డబ్బాలను తొలగించేలా చర్యలు తీసుకుంటానని హామి ఇవ్వడంతో వారు ఆందోళను విరమించారు. వెంటనే సిఐ స్థానిక ఎంపీడీవో డ్యానియల్‌ను పిలిపించి విషయాన్ని తెలుసుకుని డబ్బాలను తొలగింప చేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 19 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్తుర్‌కుంటతండాలో జరిగింది. మండలంలోని చిల్‌ముల్‌మైలారం గ్రామానికి చెందిన అంజిలప్ప (40) బుధవారం సత్తుర్‌కుంటతండా సమీపంలోని ఓ నీటికుంట లో పడి మృతిచెందాడు. గురువారం పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి కొడంగల్ దవాఖానాలోని మార్చురీకి తరలించారు.

మృత దేహం లభ్యం

వికారాబాద్, సెప్టెంబర్ 19 :మృతదేహం లభ్యమైన ఘటన వికారాబాద్ పోలీస్ స్టేష న్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపిన వివరా ల ప్రకారం.. పట్టణంలోని కొంపల్లి చెరువులో మృత దేహం కనిపించిందని స్థానికులు సమాచారం అందించారన్నారు. చెరువులోంచి మృత దేహాన్ని బయటకు తీసి వికారాబాద్ ప్రభు త్వ దవాఖానకు తరలించారు. మోమిన్‌పేట మండలం దుర్గంచెరు వు గ్రామానికి చెందిన అనంతయ్యగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

యువతికి ఆర్థిక చేయుత

బంట్వారం, సెప్టెంబర్19 : మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జి మహేశ్వరి కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నది. చికిత్స నిమిత్తం నగరంలోని బీరంగూడలో ఓ దవాఖానకు వెళ్లగా పరీక్షించిన వైద్యులు రూ పది లక్షలు ఖర్చవుతాయని తెలిపారు. దీంతో ఆమెకు సాయం చేసెందుకు గాను వికారాబాద్ నియోజక వర్గ బీజేపీ కోఆర్డినేటర్ వడ్ల నందు అక్కడి యజమాన్యంతో మాట్లాడి రూ 6.50 లక్షలకు తగ్గించారు. ఇందులో ఆయ న రూ లక్షతో ఇతర టెస్టులు చేయిస్తానని ఆర్థిక చేయుతను అందిస్తానని, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

డెంగీ కేసునమోదు

కులకచర్ల, సెప్టెంబర్ 19 : చౌడాపూర్ మండల పరిధిలోని లింగన్నపల్లి గ్రామానికి చెం దిన వ్యక్తికి డెంగీ పాజిటీవ్ అని తేలడంతో నవాబ్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రఫిక్ ఆదేశాల మేరకు గ్రా మంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ లార్వాలు లేకుం డా, దోమలు ప్రబల కుండా ఉండేం దుకు గ్రామస్తులకు అవగాహన కల్పి స్తున్నారు. జ్వరాల బారిన పడిన వారికి వైద్యం అంది స్తున్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నారు. దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలని సూ చించారు. పరిసరాల పరిశుభ్రకు చర్య లు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయమ్మ, హెల్త్ అసిస్టెంట్ శరభలింగం, ఏఎన్ ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

కొడంగల్, సెప్టెంబర్ 19: స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని, ఇంటితో పాట పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ భరత్‌కుమార్‌తో పాటు కళాశాల అధ్యాపక బృందం, మున్సిల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలేపల్లి భజన మండలి సభ్యులకు అరుదైన గౌరవం



శ్రీశైలం దేవస్థానంలో భజన పాటలు ఆలపిస్తున్న పాలేపల్లి భక్త మండలి సభ్యులు

దోమ, సెప్టెంబర్ 19: మండల పరిధిలోని పాలేపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలి బృందానికి అరుదైన గౌరవం దక్కింది.శ్రీశైలం దేవస్థాన ఆలయ ఆహ్వానం మేరకు భజన మండలి బృందం ఆలయ ప్రాంగణంలో భజన కీర్తలను ఆలపించారు. దేవస్థానం వారు మండలి సభ్యులను సన్మానించి ప్రత్యేక దర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు తిరుపతయ్య, ఆత్మలింగం, నర్సింహులు, వెంకటయ్య, కిష్టప్ప, శ్రీశైలం, చంద్రశేఖర్, రామచంద్రయ్య, బసప్ప, భీమ య్య, రఘుపతి పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ...

పరిగి, సెప్టెంబర్ 19: ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పరిగిలో గురువారం ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. జామా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ బహార్‌పేట్, కొడంగల్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా మహాత్మాగాంధీ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మునీర్, ఖాజి అజార్ జహీర్, ఆసీఫ్, సమద్, ఇంతియాజ్, సల్మాన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

సమయానుకూలంగా బస్సులు నడిపించాలి

డిపో మేనేజర్ కరుణశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 19: సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేశ్ కోరారు. ఈ మేరకు గురువారం పరిగి ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీకి ఆయన మెమోరాండం అందజేశారు. సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలని, లేనియెడల డిపో ముందు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి గణేశ్, ప్రేమ్, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నూతనకార్యవర్గం

ప్రమాణ స్వీకారం చేస్తున్న పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం సభ్యులు

పెద్దేముల్, సెప్టెంబర్19: పీఆర్‌టీయూ పెద్దేముల్ మండల శాఖ అధ్యక్షుడుగా నవీన్ కుమార్, ప్రధాన కార్యధర్శిగా వెంకట్‌రెడ్డి, అసోసియేట్ అశ్యక్షుడుగా బండెప్ప, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా రాధ, కార్యదర్శిగా రమణారావు, మహిళా కార్య దర్శిగా మమత గురువారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్యకల్యాణ మండప సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ. రెండు సంవత్సరాల కాల పరిమితికి కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల పీఆర్‌టీయూ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు.

ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయుల బృందం

కులకచర్ల, సెప్టెంబర్ 19 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచారు. వీరిని పాఠశాల అధ్యాపకులు అభినందించారు. కులకచర్లలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 జోనల్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. అండర్ 14లో బాలురు, బాలికలు మొదటి స్థానం, అండర్ 17లో బాలికలు రెండవ స్థానం నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, పీడీ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

కొడంగల్, సెప్టెంబర్ 19: పట్టణ డిగ్రీ కళాశాలలోని డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సర ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రఫీయాఖానమ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ సంవత్సరం బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటీఫికేషన్ జారీ అయినట్లు తెలిపారు. రెగ్యూలర్‌గా చదవలేని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీ పూర్తి చేసుకోవాలని తెలిపారు సెప్టెంబర్ 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుకునే విద్యార్థులు త్వరగా ట్యూషన్ ఫీజులు చెల్లించుకోవాలని, డిగ్రీ 2015-16 నుంచి 2023-24 విద్యా సంవత్సరం వరకు అడ్మిషన్ పొంది సకాలంలో ట్యూషన్ ఫీజు చెల్లించని విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని సూచించారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

పరిగి, సెప్టెంబర్ 19: ఓటరు తుది జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతి నిధులు సహకరించాలని పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం కోరారు. గురువారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచామని ఏవైనా అభ్యంతరాలుంటే 21వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలని సూ చించారు. పంచాయతీ కార్యదర్శికి మార్పులు, చేర్పులపై దరఖాస్తు చేసుకోవ చ్చని చెప్పారు. ఈనెల 26న అభ్యంతరాలు, సూచనలు పరిగణనలోకి తీసుకొని 28వ తేదీన తుది జాబితా గ్రామపంచాయతీలలో ప్రచురిస్తామని తెలిపారు. ఇందుకుగాను రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాల్సిందిగా సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ వరలక్ష్మి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొడంగల్: ఓటరు జాబితా ముసాయిదా అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేశామని, అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ముసాయిదాపై పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితాను సిద్ధం చేశామని, ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ముసాయి దాను అందుబాటులో ఉంచామని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ లోగా తెలుపాలని, వచ్చిన అభ్యంతరాలకు అనుగుణంగా పరి శీలిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

దోమ: ఓటరు జాబితా ముసాయిదాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని దోమ మండల అభివృద్ధి అధికారి మహేశ్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం కోరారు. గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ముసాయిదా జాబితాపై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమలింగం, కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్ రెడ్డి, యాదయ్యగౌడ్, బీఆర్ ఎస్ పార్టీ మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు అనంతయ్య, మహేశ్‌ముదిరాజ్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బంట్వారం: ఇప్పటికే గ్రామ పంచాయాతీలలో ప్రదర్శించిన ఓటరు జాబితాపై ప్రజా ప్రతినిధులు, రాజకీయా పార్టీల నాయకులు, ప్రముఖులు తమ అభ్యం తరాలు ఏమైన ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో డ్యానియల్ పేర్కొనారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాంచద్రారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేంలో ఎంపీడీవో రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, బీజేపీ అధ్యక్షుడు మహేశ్ బీఆర్ఎస్ నాయకుడు ఖాజాపాషా, ఇతర నాయకులు మొలాన, ప్రవీణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పూడూరు: ప్రజాప్రతినిధులు ఓటర్ లిస్టులోని పేర్లను సరిచూసుకోవాలని, తప్పుఒప్పులు ఉంటే పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో పాండు పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలో పలు పార్టీల మండల కమిటీల అధ్యక్షులతో ఓటర్ లిస్టుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన ఓటర్ లిస్టులను ఉంచినట్లు తెలిపారు. స్థానిక గ్రామాల నాయకులు, ప్రజలు ఓటర్ జబితాలో పేర్లు, అడ్రస్, ఇంటి నంబర్ వంటివి సరి చూసుకోవాలని సూచించారు. పార్టీల మండల నాయకులు తమ పార్టీ గ్రామ నాయకులకు ఓటరు జాబితాలను చూసుకునేలా సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, ఆయా పార్టీల అధ్య క్షులు, నాయకులు దేవనోనిగూడెం వెంకటయ్య, టి. రాఘవేందర్, సురేందర్, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.



పరిగి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కరీం

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను Vislavath Gopal S/o Vislavath Rupla, aged 43 years, R/o H.No. 4-89, Dhansing Thanda, Hamlet of Rangapur village, Nandigama Mandal, Ranga Reddy District, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఎవరికైన ఆక్షేపణలు గాని అభ్యంతరాలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు. లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

Schedule of the property:
All that the Plot No:2, in admeasuring 220.00 Sq.Yds in survey No. 1834 situated at Nandigama village, & Mandal, Ranga Reddy District, Telangana State, **Boundaries: East:** Part of Plot No.2, **West:** Plot No.3, **North:** Plot no.5, **South:** 50 feet wide road.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. TS
సెల్: 9849415189